ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పాఠశాల విద్యాశాఖ

కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ & ఎక్స్-అఫిషియో డైరెక్టర్ కార్యాలయము

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్, అం.ప్ర. సైఫాబాద్, హైదరాబాద్–500 004.

APTET కార్యాలయ టెలిఫోన్: 040-23232152, 23232153, 7702922003

ఆన్‌లైన్ దరఖాస్తుల కొరకు APTET, మే 2012 ప్రకటన

రిఫ. 1. G.O.Ms.నెం. 51, స్కూల్ ఎడ్యుకేషన్ (S.E.GEN-II) డిపార్ట్‌మెంట్, తేది: 16-4-2011
2. G.O.Ms.నెం. 70, స్కూల్ ఎడ్యుకేషన్ (SE.GEN-II) డిపార్ట్‌మెంట్, తేది: 6-6-2011
3. G.O.Ms.నెం. 102, స్కూల్ ఎడ్యుకేషన్ (SE.GEN-II) డిపార్ట్‌మెంట్, తేది: 28-7-2011
4. గవర్నమెంట్ మెమో నెం. 6337/PE.Ser.II/2012 ఎడ్యుకేషన్ (PE.SER.II) డిపార్ట్‌మెంట్, తేది: 15-3-2012

1. రాష్ట్రంలోని మొత్తం 23 జిల్లాలలో 31 మే 2012, గురువారంనాడు, పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నిర్వహించబడే మూడవ ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (APTET- మే 2012)కి హాజరయ్యేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలలలో I నుండి VIII తరగతుల కొరకు టీచర్లు కాదలచిన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుచున్నవి.

2. విద్యాహక్కు చట్టం (RTE), 2009లోని సెక్షన్ 23లోని ఉప-సెక్షన్ (1) నిబంధనల మేరకు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (NCTE) వారు తమ ప్రకటన తేదీ 23 ఆగస్టు 2010 ద్వారా 1 నుండి VIII తరగతుల కోసం టీచరుగా నియమించబడుట కొరకు అర్హులయ్యే వ్యక్తికి కనీస అర్హతలను తెలియజేసింది. ఇతర విషయాలతోపాటు ఇవ్వబడినదేమనగా RTE చట్టంలోని సెక్షన్ 2 క్లాజు (n)లో నిర్దేశించిన విధంగా ఏ పాఠశాలలోనైనా టీచరుగా నియామకానికి అర్హత పొందుటానికి వ్యక్తికి కావలసిన తప్పనిసరమైన అర్హతలలో ఒకటి, అతడు/ఆమె NCTE రూపొందించిన మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా తగిన ప్రభుత్వంచే నిర్వహించబడే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (TET)లో ఉత్తీర్ణులు కావలసి ఉంటుంది. తదనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై రిఫరెన్సులలో తెలిపిన G.O.ల ప్రకారం ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహణకు మార్గదర్శక సూత్రాలను జారీ చేసింది.

3. APTET సమాచార బులెటిన్‌లో ఇవ్వబడిన విధంగా సాధించిన తగినంత మార్కుల శాతంతో D.Ed./B.Ed./లాంగ్వేజ్ పండిట్ లేదా తత్సమానమైన అర్హతలను కలిగిన అభ్యర్థులందరూ మరియు 2011-2012 విద్యాసంవత్సరంలో సదరు కోర్సుల యొక్క తుది సంవత్సరం కొరకు హాజరౌతున్న అభ్యర్థులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, పాఠశాలలు మరియు ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలలు మరియు ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో I నుండి VIII తరగతుల కొరకు టీచర్లు కాగోరేవారు APTETకు హాజరు కావచ్చును. అయితే, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో టీచర్‌గా ఉపాధి పొందగోరే అభ్యర్థులు వారు కావాలనుకుంటే APTETకు బదులుగా CBSE ద్వారా కేంద్ర ప్రభుత్వంచే నిర్వహించబడే CTETకు హాజరయ్యే అవకాశాన్ని పొందగలరు. 1 మరియు 2 APTETలనందు క్వాలిఫై కాని అభ్యర్థులు కూడా ఈ మూడవ APTETకి దరఖాస్తు చేసుకోవచ్చును. ఇంకనూ, గత APTETలో క్వాలిఫై అయిన అభ్యర్థులు తమ గత TET స్కోరులో మెరుగుదల కోరుకున్నచో 3వ APTETకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చును.

4. పరీక్ష (APTET) 2 పేపర్లలో అనగా పేపర్ 1 & పేపర్ IIలుగా నిర్వహించబడుతుంది. I నుండి V తరగతుల కొరకు టీచర్లు కాగోరే అభ్యర్థులు పేపర్-Iకి మరియు VI నుండి VIII తరగతుల కొరకు టీచర్లు కాగోరే అభ్యర్థులు పేపర్-IIకి హాజరుకావల్సి ఉంటుంది. I నుండి VIII వరకు అన్ని తరగతుల కొరకు టీచర్లు కాగోరే అభ్యర్థులు రెండు పేపర్లు, పేపర్-I & పేపర్-IIలకు హాజరు కావచ్చును.

5. **మూడవ APTET యొక్క తేది మరియు వేళలు:** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో 31 మే 2012న APTET నిర్వహించబడుతుంది. పరీక్ష యొక్క వ్యవధి మరియు వేళలు దిగువ తెలిపిన విధంగా ఉన్నవి
పేపర్-I: ఉ. 9.30 గం॥లు నుండి మ. 12.00 గం॥ (2 1/2 గం॥ల వ్యవధి)
పేపర్-II: మ. 2.30 గం॥ నుండి సా. 5.00 గం॥ (2 1/2 గం॥ల వ్యవధి)

6. **ఆన్‌లైన్‌లో దరఖాస్తు దాఖలు మరియు ఫీజు:**
పరీక్ష ఫీజుతో సహా APTET ఆన్‌లైన్ కొరకు హాజరగుటకు ఫీజు కేవలం పేపర్-I కొరకు లేదా కేవలం పేపర్-II కొరకు లేదా రెండింటి కొరకు రూ 300.00. అభ్యర్థులు AP ఆన్‌లైన్ లేదా ఈ-సేవ కేంద్రాల ద్వారా 21.3.2012 నుండి 11.4.2012 మధ్య ఫీజును చెల్లించవచ్చును. మరియు ఆన్‌లైన్‌లో దరఖాస్తును APTET వెబ్‌సైట్ http://aptet.cgg.gov.in వద్ద 22.3.2012 నుండి 12.4.2012 మధ్య దాఖలు చేయవచ్చును.

7. **ఆన్‌లైన్‌లో దరఖాస్తు దాఖలు చేయు విధానము:**
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయుటకు వివరమైన విధానము ఇన్‌ఫర్మేషన్ బులిటెన్ నందు ఇవ్వబడినది. అభ్యర్థులు 21.3.2012 నుండి APTET వెబ్‌సైట్ http://aptet.cgg.gov.in నుండి "ఇన్‌ఫర్మేషన్ బులిటెన్"ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో 22.3.2012 నుండి 12.4.2012 వరకు దాఖలు చేయవచ్చును.

8. **APTET మే 2012 కొరకు పరీక్షా కేంద్రాలు:** APTET రాష్ట్రంలోని 23 జిల్లాలన్నింటిలో నిర్వహించబడుతుంది. అభ్యర్థి తన ఎంపిక మేరకు ఏ పరీక్షా కేంద్రాన్నైనా (జిల్లా) ఎంచుకోవచ్చును. అయితే ఏదేని ఒక పరీక్షా కేంద్రం (జిల్లా) యొక్క సామర్థ్య పరిధి దాటినప్పుడు ఆ పరీక్షా కేంద్రం (జిల్లా) ఆన్‌లైన్ దరఖాస్తు ఫారంలో ఇవ్వబడిన పరీక్షా కేంద్రాల జాబితాలో ప్రదర్శించబడదు. అట్టి సందర్భంలో అభ్యర్థి అందుబాటులో ఉన్న మిగతా జాబితా నుండి తన ఎంపిక మేరకు పరీక్షా కేంద్రాన్ని (జిల్లా) ఎంచుకోవల్సి ఉంటుంది.

9. **అర్హతా నియమావళి:**
అభ్యర్థులు APTET, మే 2012 కొరకు దరఖాస్తుచేసే సమయంలో ఇన్‌ఫర్మేషన్ బులెటిన్‌లో ఇవ్వబడిన విధంగా 1 నుండి V తరగతులు (పేపర్-I) మరియు VI నుండి VIII తరగతులు (పేపర్-II) నిమిత్తం టీచరు కొరకు నిర్దేశించిన కనీస అర్హతలను కలిగి ఉండవలెను.
2011-2012 విద్యా సంవత్సర కాలంలో NCTE లేదా RCIచే గుర్తించబడిన (సందర్భాన్నిబట్టి) ఏదేని టీచర్ ఎడ్యుకేషన్ కోర్సులు మరియు/ లేదా లాంగ్వేజ్ పండిట్ ట్రైనింగ్ కోర్సులలో తుది సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు కూడా APTET మే, 2012కు హాజరు కావచ్చును. అయితే, అభ్యర్థి, ప్రభుత్వ/ జిల్లా పరిషత్/ మండల పరిషత్/ మున్సిపల్ మరియు ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్స్‌లో టీచర్ ఉద్యోగానికి నియామకం కొరకు పరిశీలించబడుటకు, వారు, ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వంచే రూపొందించబడిన సంబంధిత చట్టబద్ధ నియామకపు నిబంధనలలో అట్టి ఉద్యోగానికి నియామకం నిమిత్తం అర్హతలను, అట్టి అర్హతలను కలిగియుండుటకొరకు అందులో నిర్దేశించబడిన తేదీ నాటికి, వారు కలిగియుండే తప్ప కేవలం APTETకు హాజరయినంత మాత్రాన లేదా అందులో ఉత్తీర్ణులైనంత మాత్రాన వారికి ఎట్టి హక్కు సంక్రమించదని ఇందుమూలముగా స్పష్టపరచడమైనది. APTET కొరకు నిర్దేశించిన అర్హతల వివరములు ఇన్‌ఫర్మేషన్ బులెటిన్‌లో ఇవ్వబడినవి.

10. **APTET యొక్క స్వరూపము, అంశాలు మరియు సిలబస్**
a) పేపర్ యొక్క ప్రతిపార్ట్ కొరకు మొత్తం 150 మార్కుల విభజన కలిగిన మూడవ APTET యొక్క పేపర్-I మరియు పేపర్-II యొక్క ప్రతి పార్ట్ యొక్క స్వరూపము మరియు అంశాలు ఇన్‌ఫర్మేషన్ బులెటిన్ నందు ఇవ్వబడినవి
b) APTET కొరకు సిలబస్‌ను **http://aptet.cgg.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

11. **TET లో ఉత్తీర్ణతా నియమావళి:**
APTETలో ఉత్తీర్ణతగా పరిగణించడానికి నియమావళి దిగువ తెలిపిన విధంగా ఉన్నది:

కమ్యూనిటీ	ఉత్తీర్ణత మార్కులు
i) OC	60% మార్కులు మరియు ఆపైన
ii) BC	50% మార్కులు మరియు ఆపైన
iii) SC	40% మార్కులు మరియు ఆపైన
iv) ST	40% మార్కులు మరియు ఆపైన
v) వికలాంగులు (PH)**	40% మార్కులు మరియు ఆపైన

** గమనిక: దృష్టిలోపానికి సంబంధించి కనీసం 40% వైకల్యం గలవారు మాత్రమే, శారీరక వికలాంగులుగా మరియు వినికిడి లోపానికి సంబంధించి కనీసం 75% వైకల్యంగల వారు ఆర్థోపెడికల్లీ హ్యాండీక్యాప్డ్‌గా PH కేటగిరి క్రింద పరిగణించబడతారు.

12. **TET సర్టిఫికెట్/మార్కుల మెమో యొక్క చెల్లుబాటు వ్యవధి:**
NCTE మార్గదర్శకాల కనుగుణంగా TET పరీక్ష తేది నుండి 7 సంవత్సరాల వ్యవధి వరకు APTET సర్టిఫికెట్/మార్కుల మెమో చెల్లుబాటులో ఉంటుంది.

13. **డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ (DSC) నియామకాల ఎంపికలో APTET స్కోర్లకు వెయిటేజి:**
రాష్ట్ర ప్రభుత్వం యొక్క రాబోవు టీచర్ నియామకాలలో APTET స్కోర్లకు 20% వెయిటేజి ఇవ్వబడుతుంది. అనగా ఎంపిక జాబితా తయారు చేయటానికి APTET స్కోరుకు 20% వెయిటేజి మరియు టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (TRT)లో వ్రాతపరీక్షకు 80% వెయిటేజి ఇవ్వబడుతుంది.

14. **పరీక్ష మెటీరియల్ యొక్క స్టోరేజి:**
పరీక్షకు సంబంధించిన మెటీరియల్ పరీక్ష తేదీ నుండి ఆరు నెలల వరకు భద్రపరచబడుతుంది. మరియు ఈ వ్యవధి దాటిన తర్వాత ఈ విషయంలో ఎట్టి దరఖాస్తు అంగీకరించబడదు.

15. **APTET మే 2012 యొక్క ప్రధాన తేదీలు:**

1.	ఎ.పి. ఆన్‌లైన్ లేదా ఈ–సేవలో రుసుం చెల్లింపు	21.3.2012 నుండి 11.4.2012 వరకు
2.	APTET సమాచార బులిటెన్ డౌన్‌లోడ్	21.3.2012 నుండి
3.	http://aptet.cgg.gov.in ద్వారా దరఖాస్తుల ఆన్‌లైన్ దాఖలు	22.3.2012 నుండి 12.4.2012 వరకు
4.	అన్ని పనిదినాలలో హెల్ప్‌డెస్క్ సర్వీసులు	21.3.2012 నుండి 31.5.2012 వరకు
5.	ఆన్‌లైన్ దరఖాస్తులకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ	28.3.2012 నుండి 14.4.2012 వరకు
6.	హాల్‌టికెట్స్ డౌన్‌లోడింగ్	15.5.2012 నుండి
7.	పరీక్ష తేది పేపర్ - I పేపర్ - II	31.5.2012 ఉ॥ 9.30 గం॥ నుండి మ॥ 12.00 గం॥ వరకు మ॥ 2.30 గం॥ నుండి సా॥ 5.00 గం॥ వరకు
8.	ఫలితాల ప్రకటన	జూన్, 2012 చివరి వారం

16. **APTET ఉత్తీర్ణత నుండి మినహాయింపు:**
జిల్లా ఎంపిక సంఘంచే లేదా ప్రభుత్వంలో సమర్థ ప్రాధికారి/ స్థానిక అధికారిచే ఆ సమయంలో అమలులో ఉన్న నియామక నిబంధనల ప్రకారం ఎంపికైన మీదట NCTE నోటిఫికేషన్ తేది: 23.08.2010కి ముందు నియమించబడిన ఉపాధ్యాయులు TET పరీక్షకు హాజరవుట నుంచి మినహాయించబడతారు. అయితే ప్రభుత్వంలో సమర్థ ప్రాధికారిచే ఆమోదించబడని నియామకాలు కలిగిన ప్రయివేటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు TET ఉత్తీర్ణత నుంచి మినహాయించబడరు. అట్టి ప్రయివేటు అన్ ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వంచేగాని లేదా కేంద్ర ప్రభుత్వంచేగాని నిర్వహించబడే TETకి హాజరు కావలెను. ప్రయివేట్ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న సమర్థప్రాధికారంచే వారి నియామకం ఆమోదించబడని, ఉపాధ్యాయుల విషయంలో వారు తప్పనిసరిగా APTETకి మాత్రమే హాజరు కావలెను.

సం/– **N. శివశంకర్, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ & ఎక్స్ అఫిషియో డైరెక్టర్, APTET**